

# అక్షరార్చన
# AKSHARARCHANA






N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## సమయస్ఫూర్తి – పాఠ్య ప్రణాళిక

**పాఠం పేరు:** సమయస్ఫూర్తి (కథ)

**తరగతి:** 6 వ

**ఉపాధ్యాయుని పేరు:** ఎన్.పార్థ సారథి. పాఠశాల సహాయకులు(తెలుగు)

**కాలాంశాల సంఖ్య:** 16

***సాధించాల్సిన సామార్థ్యాలు:-***

**అ) అవగాహన – ప్రతిస్పందన**

I. వినడం-మాట్లాడడం: పాఠ్యాంశంలోని కథానికను అర్థవంతంగా చదివించి, సొంతమాటల్లో చెప్పించడం.మాతృభాషలో నే ఎక్కువగా మాట్లాడించడం.

II.చదవడం-అవగాహన చేసుకోవడం: పాఠంలోని కథను మరియూ ఇచ్చిన అంశాన్ని (అపరిచిత గద్యం) సమగ్రంగా చదివి అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగడం,రాయగలగడం.

**ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత**

III.స్వీయరచన: పాఠ్యాంశాన్ని అవగాహన చేసికొని, ప్రశ్నలకు ఉచితరీతిన సమాధానాలు సొంతంగా రాయగలగడం.

IV. సృజనాత్మకత: ఎలుక-పిల్లి సంభాషణను రాయుట.

**ఇ) భాషాంశాలు**

V. పదజాలం: అర్థాలు,వ్యతిరేఖపదాలు,ప్రకృతి –వికృతులు, అక్షర బేధాలు, సంధి పరిచయం, భాషాభాగాలకు సంబంధించిన పాఠ్యభాగంలో ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయడం.

VI. చమత్కార పద్యం:చమత్కార పద్యాలను తెలుసుకొని భాషలో గొప్పతనాన్ని తెలుసుకోవడం.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

ఆపద కలిగినప్పుడు దిగులుపడుతూ కూర్చోకూడదు. ధైర్యాన్ని కూడతీసుకోవాలి.వివేకంతో ఆలోచించాలి. ఒకరు ఆపదలో చిక్కుకున్నప్పుడు వారినిచూసి ఆనందించడం సరికాదు. ఆపదలో ఉన్నప్పుడూ శత్రువుకైనా సహాయపడాలి. ఒకరి కష్టాన్ని చూసి నవ్వినవాళ్లు తామే ఆపదలో పడతారని విద్యార్థులకు తెలియజేయడం మరియు పంచతంత్ర కథలను పరిచయంచేసి అందులోని నీతిని విద్యార్థులకు తెలియజేయడం ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యం.

ఆ) ప్రక్రియ : కథ

* భయానకం సుఖతరం కరుణోరసః అద్భుతాన్తే సుక్లుప్తార్థనో దాత్తాసా కథానికా" అని అగ్నిపురాణం చెప్తుంది.

కథానిక సంపూర్ణము,దోషరహితమైన సాహిత్య ప్రక్రియ. పాత్ర పోషణ, వాస్తవికత, నిర్భకత,సమగ్రత,సంక్షిప్తత, ఏకాగ్రత దీని లక్షణం. కథ – కథానిక ఈ రెండు ఒకటే .

ఆ) ఆధారం : కందుకూరి వీరేశలింగం గారు అనువదించిన 'పంచతంత్ర' కథలలోని 'విగ్రహం'అనే భాగంలోనిది .

ఇ) ప్రత్యేకత :ప్రపంచ ప్రసిద్ధిచెందిన కథలు పంచతంత్ర కథలు. మొదట సంస్కృత భాషలో 'విష్ణుశర్మ' అనే పండితుడు ఈ కథలను రాశాడు. పరవస్తుచిన్నయసూరి తెలుగులోకి పంచతంత్రాన్ని 'నీతిచంద్రిక' పేరుతో అనువదించారు.ఏకాలంలో అయిన మనుషులకు నీటిని ఉపదేశించేఅద్భుత కథలివి. ఇవి బోధించడం వలన కథలోని విలువలు విద్యార్థులు పెంపొందించుకుంటారు.

ఈ) సాధించే సామర్థ్యాలు:

1. సమయస్ఫూర్తి కథను సొంతమాటల్లో చెప్పించ గలగడం,రాయించగలగడం .
2. ఆపదలోఉన్న శత్రువుకైనా సహాయం చేసే మంచిలక్షణం, ఆపదలో ఉన్నవారిని చూసి ఎగతాళి చేయకపోవడం విద్యార్థులలో సాధించడం
3. మాండలిక పదాలను, పదబంధాలను వాక్యాలలో ఉపయోగించగలగడం .
4. మరొక పంచతంత్ర కథను సేకరించి చదివి సొంతమాటల్లో చెప్పించడం.

ఉ). పరిశీలనా గ్రంథాలు: శ్రీ.కందుకూరి వీరేశలింగం గారి పంచతంత్ర కథలు, తెలుగు బాట -6. తెలుగు నిఘంటువు, పెద్దబాలశిక్ష.

## మొదటి సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 వ పీరియడ్ | **వినడం – ఆలోచించి మాట్లాడడం**<br><br>శీర్షికా ప్రకటనం<br><br>పాఠ్యభాగ వివరాలు | **1. ఉపోద్ఘాతం-పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>i) ఉన్ముఖీకరణ – చిత్రం గురించి మాట్లాడడం<br><br>తరగతి కృత్యంగా చర్చను నిర్వహిస్తాను.<br>ఆపద కలిగినప్పుడు ధైర్యంగా ఉపాయంతో ఆపద నుండి బయటపడే సందర్భాన్ని తెలియజేసే కథను తెలుసుకుందాం ! *శీర్షికా ప్రకటనం నల్లబల్ల పైగావిస్తాను*<br>**2. బోధన,చర్చ - అవగాహన**<br>* ఉద్దేశ్యం పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను.<br>*కథ ప్రక్రియను పరిచయం చేస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br><br>సమయస్ఫూర్తి<br><br>**కథ –ప్రక్రియ**<br>1.చెప్పదగిన అంశాన్ని క్లుప్తంగా చెప్పడం.<br>2.సూటిగా చెప్పడం.<br>3.ఏదైనా సందేశాన్ని ఇవ్వగలగడం.<br>4. అంశం వాస్తవానికి దగ్గరగా ఉండాలి.<br>5.పాత్రలు కథకు తగిన రీతిగా ఉండాలి.<br>6. భాష సరళంగా ఉండాలి. | 1. చిత్రాలు చూడండి. కథను ఊహించి చెప్పండి.<br>2. కోతి లేకపోతే కోడి ఎలా తప్పించుకునేదో ఊహించి చెప్పండి.<br><br>**ఇంటి పని .**<br>1.కథ అంటే ఏమిటి?<br>2.మీరు అపాయం నుండి తెలివిగా తప్పించుకున్న సందర్భం ఏదైనా ఒకదానిని తెల్పండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# రెండవ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు – అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 2 వ<br>పీరియడ్ | పాఠం చిత్రాల పరిశీలన –<br>విషయాన్ని ఊహించి<br>చెప్పడం. | **1. ఉపోద్ఘాతం**<br>**పలకరింపు:**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>**పునశ్చరణ:** ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>i) చిత్రాల గురించి మాట్లాడడం<br>పాఠం లోని చిత్రాలను పరిశీలింపజేస్తాను. విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>తరగతి కృత్యంగా ఒక్కొక్క విద్యార్థిచే మాట్లాడిస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. |  | 1. మొదటి చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?<br>2. చిత్రంలో పిల్లికి ఏమిజరిగింది?<br>3. రెండవ చిత్రంలో గుడ్లగూబ ఎవరికోసం చూస్తుంది?<br>4.వేటగాడు బాధపడటానికి కారణం ఏమిటి?<br>**ఇంటి పని .**<br>1.మీకు తెలిసిన ఒక పంచతంత్ర కథను సొంతమాటల్లో రాయండి<br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047 |

## మూడవ సోపానము


| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 3 వ పీరియడ్ | *** విద్యార్థులకు సూచనలు**<br>పంచవటం (ఐదు చెట్ల సమూహం )....<br>నెమ్మదిగా పిల్లివైపు అడుగులు వేశాడు..<br><br>(పేజీ నెం: 28.పేరా:1-3) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను.<br>తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం<br>అర్థాలు<br><br>అర్థాలు<br>1. అన్వేషణ = వెదకటం<br>సొంతవాక్య ప్రయోగం : నిన్న పోగొట్టుకున్న నా పుస్తకం కోసం అన్వేషించాను<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047 | 1. పిల్లి పేరేమిటి ?<br>జ) పిల్లి పేరు రోమశుడు<br>2. దేనిని చూసి సంతోషించకూడదు ?<br>జ) మరొకరి కష్టాన్ని చూసి<br>3. బుద్ధిమంతుల లక్షణం ఏమిటి ?<br>జ) ప్రమాదం ఎదురైనప్పుడు ధైర్యంగా ఉండాలి.ప్రాణం పోతుందని భయపడకూడదు. అపాయానికి తగిన ఉపాయంతో ఆపద నుండి తప్పించుకోవాలి.<br>1.అన్వేషణ = వెదకటం<br>2.ఉభయులు = ఇద్దరు<br>స్నేహం = మైత్రి,సఖ్యత (సమానార్థక పదాలను వ్రాయండి)<br>ఎలుక = మూషికం,ఆఖువు<br><br>**ఇంటి పని:**<br>1.పిల్లి ఎక్కడ నివశిస్తుంది?<br>2.వలలో చిక్కిన పిల్లిని చూసి ఎలుక ఏమనుకున్నది?<br>3.గుడ్లగూబను చూసి ఎలుక ఏమని బాధపడింది? |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 4 వ పీరియడ్ | **✱ విద్యార్థులకు సూచనలు**<br><br>**మిత్రమా! నమస్కారం ....**<br>వేటగాడు పిల్లి చేజారిపోయిందని విచారిస్తూ వెనుదిరిగాడు .<br><br>(పేజీ నెం: 28 &29<br>పేరా:: 4 -5) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>✱ పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>✱ పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>✱ ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>✱ పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>✱ ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>✱పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను. తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>✱అర్థ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>✱ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం<br><br>రోమశుడు<br><br>పలితుడు<br><br>చంద్రకుడు | 1. ఆపదలో ఎలుక ఎవరితో స్నేహం చేసింది ?<br>జ) జాతి వైరమున్న ఎలుకతో<br>2. పిల్లితో స్నేహం ప్రమాదం అనితెలిసినా ఎలుక పిల్లితో ఎందుకు స్నేహం చేసింది ?<br>జ) చంద్రకుడనే గుడ్లగూబ వలన ఎలుకకు ప్రాణభయం వలన<br>3. వేటగాడు ఎందుకు విచారించాడు ?<br>జ) వలలో చిక్కిన పిల్లి చేజారిపోయిందని.<br><br>**ఇంటి పని:**<br>1.శత్రువులైనప్పటికి ఆపద నుండి బయటపడాలంటే ఏంచేయాలి?<br>2. ఎలుక వెనకడుగు వేయడానికి కారణం ఏమిటి?<br>3.చివరకు ఎలుక ఏ నిర్ణయం తీసుకుంది? |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 5 వ పీరియడ్ | కొంతసేపటికి రోమశుడు మెల్లగా చెట్టు దిగాడు .......... రోమశుడు నిరాశ పాలయ్యాడు (పేజీ నెం: 29 పేరా:: 6 -7) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* * ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను. తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం<br><br>**సొంతవాక్యాలు**<br>బుద్ధిమంతులు = ప్రమాదం ఎదురైనప్పుడు బుద్ధిమంతులు తెలివిగా ఆలోచిస్తారు<br>ఉపకారం= అపకారికైనా ఉపకారం చేయాలి<br>కృతజ్ఞత = సహాయం చేసిన వారిపట్ల కృతజ్ఞత ఉండాలి<br>నిరాశ = ఏ పనికైనా నిరాశ ఉండకూడదు | 1. రోమశుడు పలితునిని ఎందుకు పిలిచాడు ?<br>జ) స్వజాతి బుద్ధితో,కపటంతో పలితునిని తినాలని.<br>2.పలితుడు రోమశునితో ఏమన్నాడు ?<br>జ) ఇద్దరి ఆపద తొలగిపోయింది. అపాయంలో ఇద్దరికీ జాతివైరమున్నా స్నేహంతో బయటపడ్డాము. కాబట్టి ఇప్పుడు మరలా జాతిలక్షణంలో వైరలక్షణం ఉండి. కాబట్టి నీవద్దకు రాలేను అన్నది.<br>3. రోమశుడు ఎందుకు నిరాశపడ్డాడు ?<br>జ) తన తెలివితేటలు పలితుడు గ్రహించి తననుండి తప్పించుకున్నందుకు.<br><br>**ఇంటి పని:**<br>1. పలితునుద్దేశించి రోమశుడు ఏమని పిలిచాడు?<br>2.పలితుడు రోమశుణ్ణి ఎందుకు ఆశ్రయించాడు?<br>3. రోమశుడు ఎందుకు నిరాశపడ్డాడు? |

# 4వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 6 వ పీరియడ్ | రచయిత పరిచయం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>* బొమ్మల ఆధారంగా రచయితఎవరో గుర్తించి చెప్పమంటాను<br>రచయిత పరిచయం-చదివించుట - వివరణ<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని రచయిత పరిచయాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ రచయిత గురించి వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | <br>రచయిత పేరు : శ్రీ . కందుకూరి వీరేశలింగం<br>కాలం : 16.04.1848 - 27.05.1919<br>జన్మస్థలం : రాజమండ్రి , తూర్పు గోదావరి (జిల్లా).<br>తల్లిదండ్రులు : సుబ్బరాయుడు(తండ్రి) పున్నమ్మ (తల్లి)<br>భార్య ; కందుకూరి రాజ్యలక్ష్మి (బాపమ్మ)<br>రచనలు :రాజశేఖర చరిత్రము, సత్యరాజా పూర్వదేశ యాత్రలు,హాస్య సంజీవని,సతీహిత బోధిని, ఆంధ్రకవుల చరిత్ర, మొ॥వి.(130 కి పైగా రచనలు) ఎన్నో నాటకాలు, ప్రహసనాలు రాశారు<br>విశేషాంశాలు :సంఘ సంస్కర్త , నవయుగ వైతాళికులు, స్త్రీలకోసం పత్రికలు నడిపారు, రచనలు చేశారు.పాఠశాలను స్థాపించారు,తొలి వితంతు వివాహం జరిపించారు.బ్రహ్మ సమాజాన్ని, హితకారిణి సమాజాన్ని స్థాపించాడు<br>బిరుదు : గద్యతిక్కన, రావుబహద్దూర్ | 1. ప్రస్తుత పాఠ్యభాగ రాచయిత పేరేమిటి?<br>జ) కందుకూరి వీరేశలింగం<br>2.వీరేశలింగం గారి రచనలు తెల్పండి?<br>జ) :రాజశేఖర చరిత్రము, సత్యరాజా పూర్వదేశ యాత్రలు,హాస్య సంజీవని,సతీహిత బోధిని, ఆంధ్రకవుల చరిత్ర, మొ॥వి.(130 కి పైగా రచనలు) ఎన్నో నాటకాలు, ప్రహసనాలు రాశారు<br>**ఇంటి పని:**<br>వీరేశలింగంగారి గొప్పతనాన్ని తెల్పండి<br>.................................<br>రచయిత వివరాలు తెల్పుతు ఒక చార్టును తయారుచేయుము. |


-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 5 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7వ పీరియడ్ | ఉక్తలేఖనం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>ఉక్తలేఖనం<br>* పిల్లలచే ఉక్తలేఖనం నోటుపుస్తకాలలో రాయిస్తాను..<br>* ఉక్తలేఖనంలో ఉచ్ఛారణ స్పష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు వహిస్తాను.<br>*ఒకరినొకరు చూచి రాయకుండా జాగ్రత్తలు పాటిస్తాను<br>*వినికిడి,దృష్టి లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.<br>*ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకై ప్రత్యేక వ్యూహాలను అమలుచేస్తాను.<br>* కార్యక్రమ అనంతరం ఇచ్చిన ఉక్తలేఖన పదాలను నల్లబల్లపై రాసి వారి నోటు పుస్తకాలను సరిదిద్దుతాను.<br>* తప్పుగా రాసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిచేత ఆ పదాలను సాధన చేయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br> | ఆహారాన్వేషణ,చంద్రకుడు,కృతజ్ఞతలు<br>.....మొ.వి.<br>**ఇంటి పని:**<br>* తప్పుగా రాసిన పదాలను సరిచేసి రాసి మరలా దోషాలు లేకుండా రాయుటకు సాధన చేయండి.<br>పదాలకు అర్థాలను తెలుసుకొని సొంతవాక్యాలను రాయండి.<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 6 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 8 వ పీరియడ్ | అవగాహన – ప్రతిస్పందన | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**సామర్ధ్యాల సాధన – అవగాహన – ప్రతిస్పందన**<br>1.పాఠ్యాంశ సంబధిత ప్రశ్నలను అడగడం ద్వారా పాఠం అవగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నిస్తాను.<br>2.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>3.తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>4.విద్యార్థులు చెప్పిన సమాధానాలను క్రోడీకరించడం<br>5.గద్యాన్ని చదివించి ప్రశ్నలకు జవాబులు రాయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>మనం మంచివారితో స్నేహం చేస్తే మంచి అలవాట్లు వస్తాయి. చెడ్డవారితో స్నేహం చేస్తే చెడు అలవాట్లు అబ్బుతాయి. ఇవి మన జీవితాన్ని మార్చేస్తాయి. అందుకనే స్నేహితులను ఎంచుకునేటప్పుడు చాలా జాగ్రత్తగా ఆచితూచి ఎంచుకోవాలి. చక్కగా చదువుకొని బుద్ధిగా ఉండే పిల్లలతో స్నేహం చేయడం వలన వారుకూడా జీవితంలో మంచి స్థానం సంపాదించు కుంటారు. చదువుమీద శ్రద్ధలేని, బాధ్యతలేని పిల్లలతో స్నేహం చేయడం వల్ల చదువూ సంధ్యా లేకుండా సోమరుల్లా మిగిలిపోతూ ఉంటారు. మనం తిరిగే, మాట్లాడే స్నేహితులవల్ల మన స్వభావం గుణగణాలు ఎదుటివారికి తెలుస్తాయి. కష్టసమయాల్లో మంచి స్నేహితులు మనకు తోడుగా ఉంటారు. | 1. కథను సొంతమాటల్లో చెప్పండి.<br>2. ఎలుక, పిల్లి నుండి ఎలా తప్పించుకుంది ?<br>3.గుడ్లగూబను చూచి భయపడిన ఎలుక మనసులో ఏమనుకుంది?<br>**అపరిచిత గద్యం పై ప్రశ్నలు**<br>అ) మనం ఎటువంటి వారితో స్నేహం చేయాలి ?<br>............................................................<br>ఆ) మంచి స్నేహితులను ఎలా ఎంచుకోవాలి ?<br>............................................................<br>ఇ) బాధ్యత లేని పిల్లలతో స్నేహం చేస్తే ఏమౌతుంది?<br>..............................................................<br>ఈ) పై పేరా దేనిగురించి చెప్తుంది.<br>...............................................................<br>**ఇంటి పని:**<br>* వివిధ రకాల కథలను సేకరించి ప్రశ్నలు తయారు చేయండి |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 7 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 9 వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br><br>**సామర్థ్యాల సాధన – స్వీయరచన - లఘు ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలను తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.లఘు ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br> | i) పిల్లి స్వభావం ఎలాంటిది?<br>ii) ఆపద కల్గినప్పుడు మనం ఎలా ఆలోచించాలి?<br>iii) ఈ కథలో తెలుసుకున్న నీతిఏమిటి?<br><br>**ఇంటి పని:**<br>* చర్చించిన లఘుప్రశ్నలను ఇంటివద్ద నోటు పుస్తకంలో రాసి పఠనం చేయండి.<br> |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - వ్యాస ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.వ్యాస ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br> | i) సమయస్ఫూర్తి కథను సొంతమాటల్లో రాయండి.<br>ii)ఎలుక తెలివితేటలను గురించి మీరేమనుకుంటున్నారో రాయండి .<br>**సృజనాత్మకత**<br>అ) ఎలుక –పిల్లి మాటలను సంభాషణను రాయండి .<br>**ఇంటి పని:**<br>* చర్చించిన వ్యాస ప్రశ్నలను ఇంటివద్ద నోటు పుస్తకంలో రాసి పఠనం చేయండి.<br>* సంభాషణను రాసే విధానాన్ని సాధన చేయండి.<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 8 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 11 వ పీరియడ్ | భాషాంశాలు | **<u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u>**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br><u>సామార్ధ్యాల సాధన – భాషాంశాలు- అర్థాలు- వ్యతిరేఖ పదాలు- ప్రకృతి వికృతులు.</u><br>1.పదాలకు అర్థాలు రాయించి వాటితో సొంత వాక్యాలు రాయిస్తాను.<br>2.సమానార్థక పదాలను గుర్తించి రాయిస్తాను.<br>3.వాక్యాలలో వ్యతిరేఖార్థక పదాలను గుర్తింపజేసి విడిగా రాయిస్తాను. .<br>4.ప్రకృతి – వికృతి పదాలను గుర్తింపజేస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,<br>**అ.గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి**<br>ఉదా: ఎలుక ఆహారాన్ని <u>అన్వేషించడానికి</u> బయలుదేరింది = వెతకడానికి<br>**ఆ. కింది పదాలకు వ్యతిరేఖ పదాలు రాయండి.**<br>1. అదృష్టం x దురదృష్టం<br>**ఇ. కింది ప్రకృతి వికృతులను జతచేయండి**<br>1. ఆహారము - ఓగిరం<br> | **<u>ఇంటి పని:</u>**<br>1. చిలుక <u>ప్రాణభీతితో</u> గిజగిజలాడింది=.................<br>2. చిరకాలం <u>వైరం</u> మంచిది కాదు =.....................<br>3. మంచివారితో <u>మైత్రి</u> గొప్ప జీవితానికి మంచిమార్గం చూపుతుంది.=...............<br>4. <u>సదాలోచనలు</u> చేయాలి=.............................<br>1. అదృష్టం x ___ 4. అపకారం x ____<br>2. మంచి x ___ 5. ధర్మం x ____<br>3. వెలుగు x ___ 6. సత్యం x ____<br>ఇ. కింది ప్రకృతి వికృతులను జతచేయండి.<br>1. ఆహారము ( ) (అ) పానం<br>2. ధర్మము ( ) (ఆ) ఓగిరం<br>3. ప్రాణము ( ) (ఇ) దమ్మము |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## ౨ వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>సామార్ధ్యాల సాధన – వ్యాకరణాంశాలు -సంధులు<br><br>1.సంధి అంటే ఏమిటో తెలియజేస్తాను.<br>2. పదాలను విడదీస్తు తేడాలను గమనింపజేస్తూ పదాలను చదివించి రాయిస్తాను.<br>3.సంధుల పై తరగతి కృత్యంగాసాధన చేయిస్తాను.<br>4. సంధి పదాలను అర్థంచేసికున్న తీరును ఉక్తలేఖనం ద్వారా అవగాహనను పరిశీలిస్తాను.<br>5.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>6.దోషాలను సరిచేస్తాను.<br>7.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను<br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 | నల్లబల్ల,<br>సంధిని పరిచయం చేయుట<br>** సంధి జరిగే సమయంలో మొదటి పదం చివరి అచ్చు పోయి రెండవ పదంలో మొదటి అచ్చు మిగులుతుంది.ఇటువంటి మార్పును సంధి అంటారు.<br>**సంధి**<br>పూర్వ పరస్వరంబులకు పరస్వరంబు ఏకాదేశంబగుట సంధి అనబడును.<br>ఉదా: పిల్లలు + అందరూ = పిల్లలందరూ<br>(1 వ పదం ) (2 వ పదం) (సంధి చేయగా వచ్చిన పదం)<br>పూర్వపదం పరపదం సంధిపదం<br>1. పిల్లలు ⟶ లు = ల్ +ఉ ⟶ పూర్వపద స్వరం (స్వరం అనగా అచ్చు )<br>2. అందరూ అ⟶ అ పర పద స్వరం (స్వరం అనగా అచ్చు )<br>పిల్ల (ల్+ఉ) + అందరూ = (ల్+~~ఉ~~) + అ = పిల్లలందరూ<br>ఉదా: రాముడు + అతడు = రాముడతడు<br>(రాము(డ్+ఉ )+ అతడు = రాముడతడు<br>↓<br>~~(డ్+ఉ = డు )~~ ⟷ (డ్+అ = డ ) | **ఇంటి పని:**<br>అ ) కింది పదాలను విడదీయండి<br>1. వాడెక్కడ ----------<br>2. మనమందరం ------<br>3. ఎవరిక్కడ ---------<br>4. వారందరూ---------<br><br>ఆ ) కింది పదాలను కలిపిరాయండి<br>ఉదా:ముసలి+ వాళ్ళందరూ<br>=(శ్ + )ఉ +అ= ళ్ళ-<br>ముసలివాళ్ళందరూ<br>1. వీళ్ళు+అందరూ =<br>2.ఇల్లు +ఉంది=<br>3. ప్రజలు+అందరూ= |

<table>
<tr><th>పీరియడ్ సంఖ్య</th><th>బోధనాంశం</th><th>బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు</th><th>సామాగ్రి</th><th>మూల్యాంకనం</th></tr>
<tr>
<td>13 వ పీరియడ్</td>
<td>వ్యాకరణాంశాలు</td>
<td>1. ఉపోద్ఘాతం- పలకరింపు<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>సామార్థ్యాల సాధన – వ్యాకరణాంశాలు - అభ్యాసాలు<br>1.హ్రస్వ,ద్విత్వాక్షరాలు అంటే ఏమిటో తెలియజేసి .హ్రస్వ దిత్వాక్షరాలును సాధన చేయిస్తాను.<br>2. హ్రస్వ,ద్విత్వాక్షరాలలోని తేడాలను గమనింపజేస్తూ ఉక్తలేఖనం రాయిస్తాను.<br>3. హ్రస్వద్విత్వాక్షరాలపై తరగతి కృత్యంగాసాధన చేయిస్తాను.<br>4. పరుష,సరళ,స్థిరాక్షరాలపై ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయిస్తాను అవగాహనను పరిశీలిస్తాను.<br>5.దోషాలను సరిచేస్తాను.<br>6.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను</td>
<td>నల్లబల్ల,<br>ఇ)పారిభాషికపదాల అభ్యాసాలు<br><br>అడుగులో అడుగు వేశాము – ఆటలు పాటలు పాడాము.<br>ఇరుగు పోరూ కలిశాము - ఈలలు వేస్తూ గెంతాము<br>ఉరుకులు పరుగులు తీశాము – ఊరిని శుభ్రం చేశాము<br><br>ఈ). కింది వాక్యాలలో పరుషాక్షరాలను గుర్తించి గీతగీయండి<br>1.కన్నవారిని కొలుద్దాం<br>ఉ). కింది వాక్యాలలో సరళాక్షరాలను గుర్తించండి<br>1. చలికి గ జగ జ వణికారు<br>ఊ)కింది అక్షరాలనుపరిశీలించి స్థిరాక్షరాలకు సున్నా చుట్టండి.<br>ఖ ఘ<br>ఛ ఝ<br>ఠ ఢ<br>థ ధ</td>
<td>ఇంటి పని:<br>పై గేయంలోని అచ్చులా కింద గీత గీసి హ్రస్వాచ్చులు,దీర్ఘాచ్చులు విడిగా రాయండి<br><br>
<table><tr><th>హ్రస్వాచ్చులు</th><th>దీర్ఘాచ్చులు</th></tr><tr><td>1</td><td>1</td></tr><tr><td>2</td><td>2</td></tr></table>
<br>ఈ). కింది వాక్యాలలో పరుషాక్షరాలను గుర్తించి గీతగీయండి<br>1.కన్నవారిని కొలుద్దాం 2. చదువులు బాగా చదువుదాం<br>3. చిటపట చినుకులు పడ్డాయి 4. పరిమళమంటే మాకిష్టం<br>ఉ). కింది వాక్యాలలో సరళాక్షరాలను గుర్తించండి<br>1. చలికి గ జగ జ వణికారు 2.అమ్మాయి జడ కుచ్చులు పెట్టుకుంది.<br>3. డబ్బు పొదుపు చేయడం మంచిది. 4.పలకా బలపం మా ఆస్తి<br>ఊ)కింది అక్షరాలనుపరిశీలించి స్థిరాక్షరాలకు సున్నా చుట్టండి.<br><br>
<table><tr><td>క ఖ గ ఘ ఙ<br>చ ఛ జ ఝ ఞ<br>ట ఠ డ ఢ ణ<br>త థ ద ధ న</td><td>ప ఫ బ భ మ<br>య ర ల వ<br>శ ష స హ<br>ళ క్ష ఱ</td></tr></table>
<br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047</td>
</tr>
</table>

<table>
<tr><th>పీరియడ్ సంఖ్య</th><th>బోధనాంశం</th><th>బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు</th><th>సామాగ్రి</th><th>మూల్యాంకనం</th></tr>
<tr>
<td>14 వ<br>పీరియడ్</td>
<td>వ్యాకరణాంశాలు</td>
<td>1. ఉపోద్ఘాతం- పలకరింపు<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>సామర్ధ్యాల సాధన -వ్యాకరణాంశాలు - పారిభాషికపదాల పునశ్చరణ<br>1. స్పర్శాక్షరాలు, వర్గయుక్కులు , అనునాసికాక్షారాలు,అంతస్థాలు ,ఊష్మాలు , తాలవ్యాక్షరాలు , మూర్ధన్యాక్షరాలు , దంత్యాక్షరాలు, ఓష్ఠ్యాలు అంటే ఏమిటో తెలియజేసి సాధన చేయిస్తాను.<br>2. అక్షరాలలోని తేడాలను గమనింపజేస్తూ నియోజనాలను రాయిస్తాను.<br>3.భాషాంశాలపై తరగతి కృత్యంగాసాధన చేయిస్తాను.<br>4.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>5.దోషాలను సరిచేస్తాను.<br>6.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను</td>
<td>నల్లబల్ల, సంయుక్తాక్షర పట్టిక<br>ఎ) కింది వాక్యాలలో స్పర్శాక్షరాలకు సున్నా చుట్టండి.<br>ఈ సంవత్సరం మీరు సెలవులకు ఎక్కడకి వెళ్తున్నారు?<br>ఏ).కింది వాక్యాలు పరిశీలించి వర్గయుక్కులు గుర్తుపట్టండి.<br>ఆయనకు కారమునకు ఖరమునకు తేడా తెలీదట<br>ఐ). కింది వాక్యంలో అనునాసికాక్షారాలను గుర్తించండి.<br>కరుణ నమస్కారం పెట్టింది.<br>ఓ).కింది వాక్యంలో ఊష్మాలను గుర్తించండి.<br>భాషను మాట్లాడే సహజ శక్తి మనుషులందరికీ ఉంటుంది<br>ఔ ).కింది వాక్యాలలో తాలవ్యాక్షరాలను గుర్తించండి.<br>ఈ ఇలలో చక్కగా చదువుకున్నవారే బాగుపడతారు.<br>అం) కింది గడిలో మూర్ధన్యాక్షరాలను గుర్తించండి.<br><table><tr><td>న</td><td>క</td><td>ల</td><td>ర</td><td>ణ</td></tr><tr><td>మ</td><td>ట</td><td>త</td><td>గ</td><td>ఢ</td></tr><tr><td>ర</td><td>చ</td><td>బ</td><td>డ</td><td>క్ష</td></tr></table></td>
<td>ఇంటి పని:<br>ఎ) కింది వాక్యాలలో స్పర్శాక్షరాలకు సున్నా చుట్టండి.<br>కిందటి సంవత్సరం సంపూర్ణ ప్రపంచ యాత్రలు చేశాం.<br>ఈ ఏడాది ఇంకెటయినా వెళ్ళాలి.<br>ఏ).కింది వాక్యాలు పరిశీలించి వర్గయుక్కులు గుర్తుపట్టండి.<br>ఘనతకు మూలం వినయం<br>భయపడితే జీవితంలో ముందుకుపోలెం<br>ఐ). కింది వాక్యంలో అనునాసికాక్షారాలను గుర్తించండి.<br>కరుణ నమస్కారం పెట్టింది.<br>ఒ). కింది మాటలలో అంతస్థాలను గుర్తించండి.<br>యమున,కారం,పాలు,వంకర,వేశ<br>ఓ).కింది వాక్యంలో ఊష్మాలను గుర్తించండి.<br>భాషను మాట్లాడే సహజ శక్తి మనుషులందరికీ ఉంటుంది.<br>ఔ ).కింది వాక్యాలలో తాలవ్యాక్షరాలను గుర్తించండి.<br>ఈ ఇలలో చక్కగా చదువుకున్నవారే బాగుపడతారు.<br><br>* తాతకు దగ్గులు నేర్పడం సతీష్ కు సాధ్యమా<br>ఈ వాక్యంలో ఉన్న దంత్యాక్షరాలను గుర్తించండి<br>* మహాత్మాగాంధి పోరుబంధరు లో జన్మించాడు<br>ఈ వాక్యంలో ఓష్ఠ్యాలను గుర్తించండి.<br><br>prepared by N.పార్ధ సారధి. S.A (TEL) 9866647047</td>
</tr>
</table>

# 9వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 15 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్ధ్యాల సాధన – భాషాభాగాలు**<br>1. భాషాభాగాలను వివరిస్తాను.<br>2. క్రింది తరగతులలోని అంశాలను పునశ్చరణ చేస్తాను<br>3. భాషాభాగాల నియోజనాలను పూర్తిచేయిస్తాను<br>4.కొన్ని ఉదాహరణల ద్వారా భాషాభాగాలను గుర్తింపజేస్తాను.<br>5.నియోజానాలు ఇచ్చి పూర్తిచేయిస్తాను.<br>6.దోషాలను సరిచేస్తాను.<br>7. జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల<br>**భాషాభాగాలు**<br>భాషాభాగాలు<br>1. నామవాచకం: పేరును తెలియజేయునది<br>ఉదా : పార్థసారధి, ధర్మవరం, ప్రకాశం మొ.వి.<br>2. సర్వనామం : పేరుకు బదులుగా వాడబడునది<br>ఉదా : అతడు,నేను, అక్కడ, అది,మీరు మొ.వి.<br>3.. క్రియ : పనిని గురించి చెప్పునది<br>ఉదా : రాయుట ,చదువుట,వినుట మొ.వి.<br>4. విశేషణం:నామవాచకం/సర్వనామం యొక్క గుణాన్ని చెప్పునది.<br>ఉదా: మంచి,చెడు,తీపి,పులుపు,ఎరుపు మొ.వి<br>5. అవ్యయం : లింగ,వచన,విభక్తుల వల్ల ఏ మార్పూ పొందనిది.<br>ఉదా: అయితే,కానీ, మరి మొ.వి. | **ఇంటి పని:**<br>కింది భాషాభాగాలను జతపరచండి.<br>1. విశేషణం ( ) 1.చదివాను<br>2. నామవాచకం ( ) 2. కాని<br>3. క్రియ ( ) 3.ఆమె<br>4. అవ్యయం ( ) 4.ఎర్రని<br>5. విశేషణం ( ) 5.వనజ<br>ఖాళీలను పూరించండి<br>1. నామవాచకానికి లేదా సర్వనామానికి ఉన్న గుణాన్ని తెలిపేది ----------<br>2. పేరుకి బదులుగా వాడేది ---<br>3.పనిని తెలిపే మాట -----------<br>4.లింగ వచన విభక్తులు లేనిది ----<br>5. పేరుని తెలిపే పదం -----------<br><br>-prepared by N.పార్ధ సారధి. S.A (TEL)<br>9866647047 |

## 10 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 16 వ పీరియడ్ | చమత్కార పద్యం & నేనివి చేయగలనా? | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>**సామార్ధ్యాల సాధన – చమత్కార పద్యం**<br>1.చమత్కార పద్యాన్ని పిల్లలచేత చదివింపజేసి వివరిస్తాను.<br>2.అందులోని విశేషాలను తెలియజేస్తాను..<br>3.పూర్తి తరగతి కృత్యంగా నిర్వహిస్తాను.<br>4. కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>5. సొంతశైలిలో కొన్ని వాక్యాలు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.దోషాలను సరిచేస్తాను. | నల్లబల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,<br>**చమత్కార పద్యం**<br>"ఎలుకలు తమ కలుగులోనికి ఏనుగునీడ్చెన్ " అని కవికి ఒక సమస్యనిచ్చారు.కవిదానిని ఎలా పూరించాడో చూడండి<br>ఇలలో నిద్దరు రాజులు<br>మలయుచు జదరంగమాడి మాపటివేళన్<br>బలమెత్తికట్ట మరచిన<br>నెలుకలు తమ కలుగులోనికేనుగునీడ్చెన్.<br>భావం : ఈ భూమిమీద ఇద్దరు రాజులు చదరంగం ఆడుచున్నారు. రాత్రి అయింది. చదరంగం యొక్క పావులను అలాగే వదిలేసి వెళ్లారు. రాత్రికి ఎలుకులు వచ్చి అందులోని ఏనుగు పావును తమ రంధ్రం లోనికి ఈడ్చుకొని పాయాయి.<br>**చదవండి – ఆలోచించండి 'స్ఫూర్తి' కూడా నిర్వహించవలెను. | **ఇంటి పని:**<br>కొన్ని చమత్కార పద్యాలను సేకరించి రాయండి.<br> |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 16 వ పీరియడ్ | నేనివి చేయగలనా? | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>**నేనివి చేయగలనా? – విద్యార్థి స్వీయ మూల్యాంకనం – పరిశీలన**<br>1.ఈ శీర్షిక ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు గుర్తింపజేస్తాను.<br>2. గుర్తించని విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటాను.<br>3. 20% కంటే ఎక్కువమంది వెనుకబడి ఉంటే బోధనతో పునర్బలనం చేయిస్తాను.<br>4. తక్కువ ఉంటే సలహాలు, సూచనలతో ప్రోత్సహిస్తాను. | పాఠ్యపుస్తకం |  |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

*** పాఠశాల నిర్వహణ, వ్యక్తిగత సెలవులను అనుసరించి పాఠ్యప్రణాళికలో మార్పులు-చేర్పులూ చేసుకోవలెను.*

*** ఉపాధ్యాయుని,విద్యార్థుల, ప్రధానోపాధ్యాయుని ప్రతిస్పందనలను తప్పనిసరిగా రికార్డు చేయవలెను.*

మీ అక్షరార్చన.కామ్